

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రాజమహేంద్రవరం | బుధవారం 13 మే 2026 | I


# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల బ్రౌచర్ ఆవిష్కరించిన ఎంపీ హరీష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే12,ప్రభాతవార్త.** అమలాపురంలో జరుగనున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల బ్రౌచర్ ను మంగళవారంఎంపీ హరీష్ బాలయోగి ఆవిష్కరించారు. ఈ నెల 15 వ తారీఖు నుండి 20 వ తారీఖు వరకూ జరుగనున్న 15వ నేషనల్ సబ్ జూనియర్ అండ్ జూనియర్ క్లాసిక్ (మెన్ అండ్ ఉమెన్) పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ –2026 పోటీల ఇండియన్ టీమ్ సెలక్షన్ ట్రయిల్స్ ఫర్ వరల్డ్ చాంపియన్ షిప్, ఏషియాడ్ టీం సెలక్షన్స్ ట్రయిల్స్ ను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్టు ఎంపీ హరీష్ తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలను అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలకు ఎం.పీ. హరీష్ బాలయోగి చైర్మన్ ఉండి ఆయన ఆధ్వర్యంలో స్పాన్సర్ తో ఈపోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల వివరాలను ఛాంపియన్షిప్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంకిపాటి వెంకటేశ్వర రావు వివరించారు. 29 రాష్ట్రాల నుండి 800 మంది క్రీడాకారులు ఎంట్రీలు ఇప్పటివరకు వచ్చాయి. మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో 36 క్యాటగిరిలో ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీలో విజేతలకు డోపింగ్ కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు, సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్నాయుడు, వైస్ ప్రెసిడెంట్ గారపాటి చంద్రశేఖర్, హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ మెంబర్స్ ,పవర్ లిఫ్టర్స్ ఆశెట్టి ఆది బాబు, పెద్దిరెడ్డి రాము,ముత్తాబత్తుల వెంకటరమణ, ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల శ్రీరామచంద్ర మూర్తి,పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఆదిత్యలో ప్రశాంతంగా ఎ.పి.ఈ.ఎ.పి సెట్ పరీక్షలు



**గండేపల్లి మే 12 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో ఎ పి ఈ ఎ పి సెట్ ఆన్లైన్ ఎగ్జామ్స్ మొదటిరోజు ప్రశాంతంగా ముగిసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్ లో ఉదయం 254 మంది గాను 242 హాజరు కాగా 12 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం 254 మందికి గాను 244 మంది హాజరు కాగా 10 మంది హాజరు కాలేదన్నారు. నేటి నుంచి ప్రారంభమైన ఈ ఆన్లైన్ ఎగ్జామ్స్ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆదిత్య యూనివర్సిటీ పూర్తి ఏర్పాట్లను చేసింది. బస్సు ల ద్వారా బ్యాటరీ వెహికల్స్ ద్వారా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఎగ్జామ్స్ కు చీఫ్ సూపరింటెండ్ గా ఆదిత్య ప్రో. వైస్ ఛాన్సలర్ డా. ఆదిరెడ్డి రమేష్ వ్యవహరించగా, డా.పి.శివ సత్యప్రసాద్, ప్రో.టి.శ్రీనివాసులు, ప్రో.వీర ప్రసాద్ కో.ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

## అట్టహాసంగా మాజీ మంత్రి యనమల జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ, వ్యాపార ప్రముఖులు





**తుని, మే 12,( ప్రభాతవార్త )** రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తుని నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన కూటమి నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యనమల జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. తుని మండలం తేటగుంట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ( యనమల గార్డెన్స్) ఆవరణలో యనమల కుటుంబ సభ్యులు, కూటమి నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో యనమల రామకృష్ణుడు కేక్ కట్ చేశారు. యనమల రామకృష్ణుడు కుటుంబ సభ్యులతో పాటు , పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, తుని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజకీయ ప్రముఖులు జన్మదిన వేడుకలలో పాల్గొని యనమలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తుని నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, వ్యాపార ప్రముఖులు యనమలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి ,యినుగంటి సత్యనారాయణ, దాడిశెట్టి రామలింగేశ్వరరావు,మోతుకూరి వెంకటేష్, చోడిశెట్టి గణేష్, మళ్ళ గణేష్, లంక సునీల్,కుక్కడపు బాలాజీ, సిద్ధాంతపు సత్తిబాబు, తుని, తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన, కూటమి నేతలు కార్యకర్తలు తదితరులు మాజీ మంత్రి యనమల జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాడపల్లి వెంకన్న ను దర్శించుకున్న అర్బన్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామీనాయుడు.

### స్వామివారి నిత్య కళ్యాణం, అష్టోత్తరపూజలలో పాల్గొన్న భక్తులు.

### నిత్యాన్నదాన పథకానికి రూ, లక్ష, విరాళం...





**ఆత్రేయపురం, మే, 12,(ప్రభాత వార్త )** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం మంగళవారం భక్తులతో పోటెత్తింది. ఉదయం మేలుకొలుపు,శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఐశ్వర్య హోమం,అష్టోత్తర శతనామావళి, గోపూజ,నిత్య కళ్యాణం,తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీవారి కళ్యాణం కడు రమనీయంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ క్రతువులో కంకణధారణ, పాథోపక్షాలన, కన్యాదానం, మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోపవేతధారణ, తలంబ్రాలు, అర్చకులు ఘనంగా నిర్వాహించారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఎఎంయుడిఎ) చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా,కోరుకొండ మండలం,కోటి చెందిన అడపా అనిల్ కుమార్, లక్ష్మి భువన దంపతులు, వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష రూపాయలు విరాళంగా అందించారు. స్వామివారి దర్శనం అనంతరం వారికి ఆలయ అర్చకులు,వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## తాళ్ళరేవు సి.హెచ్.సి.లో వైద్యులను నియమించాలి : జడ్పిటిసి సాగర్



**తాళ్ళరేవు, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త)-** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్లరేవు సి.హెచ్.సి.లో వైద్యులను వెంటనే నియమించాలని జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ కోరారు. మంగళవారం కాకినాడలో జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో సాగర్ మాట్లాడారు. తాళ్ళరేవు సి.హెచ్.సి. లో ఇప్పటికే జనరల్ సర్జన్, గైనకాలజీ, అనస్తీసియా వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్న సూపరింటెండెంట్ కూడా బదిలీపై వెళ్తున్నట్లు తెలిసిందని ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోనే పేరెన్నిక గన్న తాళ్ళరేవు సి.హెచ్.సి. లో వైద్యుల కొరత వల్ల రోజూ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు జడ్పిటిసి సాగర్ పేర్కొన్నారు.

# ఆర్టీఐ బోర్డు అప్డేట్ - స్పందించిన అధికారులు

### 'ప్రభాత వార్త' కథనంతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

**కాట్రేనికోన, మే 12(ప్రభాత వార్త):** కాట్రేనికోన తహసిల్దార్ కార్యాలయంలో 10 ఏళ్ల క్రితం బదిలీ అయిన అధికారుల పేర్లు బోర్డుపై దర్శనమిస్తున్నాయని 'ప్రభాత వార్త'లో ప్రచురితమైన కథనానికి అధికారులు సత్వరం స్పందించారు. మంగళవారం ఉదయం కార్యాలయ సిబ్బంది పాత పేర్లను నల్ల సిరాతో చెరిపివేసి, ప్రస్తుత అధికారుల వివరాలతో బోర్డును అప్డేట్ చేశారు. ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన ప్రభాత వార్త'కు వెంటనే స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఉపాధి అవకాశాలు పెంపే లక్ష్యం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 12 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల సంక్షేమం ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంగా విభిన్న ప్రతిభావంతుల కు,వయోవృద్ధులకు రూ. 6.75 లక్షల వ్యయంతో 54 మందికి మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, రాష్ట్ర విభిన్న ప్రతిభవంతులు, వయోవృద్ధుల సంస్థ చైర్పర్సన్ గడుపుటి నారాయణస్వామి, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం,కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు, కుడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కారం నిమిత్తం వచ్చే నెల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వాహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధికి తోడ్పాటును అందించే ఉద్దేశంతో అర్హతలు కలిగి దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటర్లు అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో లబ్దిదారుల ఎంపికకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత మూడు చక్రాల స్కూటర్లు కోసం కాకినాడ జిల్లా వ్యాప్తంగా 111మంది దరఖాస్తు చేసుకోగా ఇందిలో 54 మందిని ఎంపిక చేయడం జరుగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర విభిన్న ప్రతిభవంతులు, వయోవృద్ధుల సంస్థ చైర్ పర్సన్ గడుపుటి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివ్యాంగుల అవసరాలు దృష్టిలో ఉంచుకుని వారికి ఆసరా కల్పించే లక్ష్యంతో పెద్ద ఎత్తున పింఛన్లు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు కుటుంబ సభ్యులకు భారం కాకుండా తమ రోజు వారి పనులను తామే చేసుకునేందుకు వీలుగా గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరోసారి మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆసరాను దివ్యాంగులు సద్వినియోగం చేసుకుంటూ తమ ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఎడి శ్రీనివాసు, కార్యాలయ సిబ్బంది వి.రాజు, శ్రీరాం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై డాక్టర్ నరేంద్ర బదిలీ



**రామచంద్రపురం మే 12 (ప్రభాతవార్త):** పట్టణ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నరేంద్ర కాకినాడ జిజిహెచ్ కు పదోన్నతి పై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గొల్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ కు సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. సోమవారం హాట్ స్ట్రోక్ తో ఎమర్జెన్సీ వార్డులో ఉన్న పేషెంట్ కు డాక్టర్ నరేంద్ర సేవలందించి ప్రాణదానం చేశారని సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో సత్యవాడ శ్రీహరి పంతులు,ఆసుపత్రి సెక్యూరిటీ,శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు..

# కొంతంగిలో రెండు తాటాకిల్లు దగ్ధం

### బాధితులను ఆదుకుంటామన్న కూటమి నేతలు



**శంఖవరం మే 12 ప్రభాతవార్త** శంఖవరం మండలంలోని కొంతంగి గ్రామంలో విద్యుత్ షార్ట్ షర్క్యూట్ తో రెండు తాటాకిల్లు దగ్ధమయ్యాయి. కొంతంగిలోని దళితవాడకు చెందిన కుంచే వీర్రాజు, కుంచే ఆనందరావు, కుంచే శ్రీను, గుడ్ల వాసు కుటుంబాలు నివశిస్తున్న రెండు తాటాకిల్లు మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ షర్క్యూట్ సంభవించి, అగ్నికీలలు చెలరేగి కాలిబూడిదయ్యాయి. దీనితో బాధిత 4 కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలిపోయి రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే తహశీల్దార్ తాతారావు, విఆర్వోలు సీతారామ్, వెంకటేశ్వరరావు అగ్ని ప్రమాద స్థలానికి చేరుకుని బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని, అధికారులకు నివేదిక ఇస్తామని, తక్షణ సహాయంగా బాధితులకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం అందించారు. అనంతరం రాష్ట్ర రోడ్డు డవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు బద్ధి రామారావు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితుల నుండి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి బాధితులకు సహాయమందేలా చర్యలు తీసుకుంటామని, మీకు అండగా మేమున్నామంటూ శివ భరోసా కల్పించి, బాధితులకు ఆహార పదార్థాలు, దుస్తులు, కొంత నగదును సహాయంగా అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లు సర్నం గోవిందు, చిట్టిమూరి విజయ్ కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు బద్ధి లోవరాజు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి బద్ధి రామకృష్ణ, టిడిపి నేతలు కేలంగి జనార్ధన్, సాధనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను, బిరదా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీడిపిఓ మృతిపై కొవ్వొత్తులతో ర్యాలీ..

### సి. ఐ.టి. యు నేతల నిరసన



**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త** రాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్. కార్యాలయ సి. డి. పి. ఓ సుజాత మృతి పట్ల సంతాపంగా మంగళవారం రాత్రి ఐ. సి. డి. ఎస్. వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీలు కొవ్వొత్తులతో ర్యాలీని చేశారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అల్లూరి జంక్షన్ వరకూ ర్యాలీ చేసి అక్కడ మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చిన్ని కుమారి మాట్లాడుతూ సి. డి. పి. ఓ మృతిపై సమగ్ర విచారణ చేసి బాద్యులను కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. సి. ఐ. టి. యు నాయకులు టి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోన్ ద్వారా వేధింపులకు గురి చేసి ఆమె మృతికి కారణమై ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీకాంత్ రాజు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, కార్యాలయ సిబ్బంది, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

## రత్నగిరిపై "ప్రసాద్"అభివృద్ధి పనులను

# పరిశీలించిన అధికారులు

### డిసెంబర్ నాటికి అందుబాటులోకి అన్నదాన భవనం





**అన్నవరం, మే - 12. ప్రభాతవార్త** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు "ప్రసాద్" పథకం క్రింద జరుగుచున్న అభివృద్ధి పనులను మంగళవారం అధికారులు పరిశీలించారు. కేంద్రం ప్రభుత్వ పథకమైన "ప్రసాద్" ద్వారా రత్నగిరిపై అన్నదాన భవనం, క్యూకాంప్లెక్స్, మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మితమౌచున్నాయి. ఈ నిర్మాణాలను టూరిజం డిపార్ట్మెంట్ అధికారులు, దేవాదాయ శాఖచీఫ్ ఇంజనీర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావుతో సమావేశమయ్యారు. నిర్మాణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు చేపట్టాలని ఈఓ కు సూచించారు. పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు గమనించాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ఈ ఏడాది డిసెంబర్ నాటికి నూతన అన్నదాన భవన నిర్మాణం పూర్తవ్వాలన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల దృష్ట్యా క్యూకాంప్లెక్స్ నిర్మాణం కూడా సత్వరమే పూర్తవ్వాలన్నారు. ప్రసాద్ పథకం పనులు రత్నగిరికి వచ్చే సత్యదేవుని భక్తులకు ఎంతో ఉపయుక్తం కాగలవని ఈసందర్భంగా ఏపీ టూరిజం శాఖ అధికారులు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలపై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేసారు. సమావేశంలో దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జివిఆర్ శేఖర్,టెక్నికల్ అడ్వైజర్ ఎస్. సుబ్బారావు, ఏపిటిడిసి ఎస్ఇ బి. ఈశ్వరయ్య, ఏపిటిడిసి ఈఈ కె. విజయభాస్కర్ రెడ్డి, ఏపిటిడిసి డిప్యూటీ ఈఈ జివివి సత్యనారాయణ, అన్నవరం దేవస్థానం ఈఈ రామకృష్ణ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుకా..? కష్టపడిన నాయకత్వానికా..? గోపాలపురం జనసేనలో వేడెక్కిన రచ్చ

### -క్షేత్రస్థాయి నాయకత్వానికే కార్యకర్తల మద్దతు?



**దేవరపల్లి, మే 12 (ప్రభాతవార్త):** గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీలో ఇంచార్జ్ పదవి పై జరుగుతున్న చర్చల మధ్య ప్రస్తుత ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజుకు కార్యకర్తల మద్దతు బలంగా కనిపిస్తోంది. గత మూడేళ్లుగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి, మండలాల వారీగా పార్టీ నిర్మాణంపై చూపిన పట్టుదల ఇప్పుడు పార్టీలో ప్రధాన చర్చగా మారింది. పార్టీ కోసం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండి, గ్రామ స్థాయి కార్యకర్తలను సమన్వయం చేస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడిగా సువర్ణరాజు గుర్తింపు పొందారని జనసైనికులు బలంగా నమ్ముతున్నారు. ముఖ్యంగా గోపాలపురం నియోజకవర్గంలో పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం ఏర్పడటంలో పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లడంలో ఆయన పాత్ర కీలకమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల కొత్త పేర్లు ఇంచార్జ్ రేసులో వినిపిస్తున్నప్పటికీ, కేవలం ఆర్థిక బలం లేదా సామాజిక ప్రచారంతోనే నాయకత్వ బాధ్యతలు ఇవ్వడం సరైన విధానం కాదని పలువురు పార్టీ నాయకులు భావిస్తున్నారు. నియోజకవర్గ స్థాయి బాధ్యత అంటే పార్టీ అంతర్గత వ్యవస్థపై అవగాహన, కార్యకర్తలతో అనుబంధం, ప్రజా సమస్యలపై పట్టుతో పాటు రాజకీయ అనుభవం కూడా అవసరమని వారు పేర్కొంటున్నారు. "పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడిన వారిని పక్కన పెట్టి కొత్తవారికి ప్రాధాన్యం ఇవ్వడం కార్యకర్తల్లో అసంతృప్తి కలిగించే అవకాశం ఉంది" అని కొందరు జనసైనికులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ నియోజకవర్గ ఇన్చార్జి మార్పు జరిగితే తాను కూర్చున్న కొమ్మ తానే నరుకునట్లు జనసేన పరిస్థితి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సువర్ణరాజు గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో చురుగ్గా పనిచేశారని, ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు సమన్వయంతో ముందుకు సాగారని వారు చెబుతున్నారు. మరోవైపు ఇటీవల కొన్ని వర్గాలు కొత్త నాయకత్వంపై ప్రచారం చేస్తున్నప్పటికీ, గోపాలపురంలో జనసేనను స్థిరంగా నిలబెట్టిన నాయకత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొనడం, ప్రజా సమస్యలపై స్పందించడం వంటి అంశాల్లో సువర్ణరాజు ముందుంటారని అనుచరులు చెబుతున్నారు. రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, గోపాలపురం వంటి కీలక నియోజకవర్గంలో నాయకత్వ ఎంపిక సమయంలో కేవలం ప్రచారం లేదా ఆర్థిక అంశాలకంటే పార్టీ పట్ల నిబద్ధత, కార్యకర్తల విశ్వాసం, సంస్థాగత అనుభవం వంటి అంశాలకే అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే గోపాలపురం జనసేనలో ప్రస్తుత నాయకత్వానికి అనుకూల వాతావరణం కనిపిస్తోందని, పార్టీ బలోపేతం కోసం కష్టపడిన నాయకత్వాన్ని కొనసాగిస్తేనే భవిష్యత్తులో పార్టీకి మరింత బలం చేకూరుతుందని కార్యకర్తలు భావిస్తున్నారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారినప్పటికీ, "అనుభవం -- నిబద్ధత -- కార్యకర్తల మద్దతు" అనే మూడు అంశాల్లో సువర్ణరాజు ముందున్నారనే చర్చ గోపాలపురం రాజకీయ వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తోంది. "నీళ్లు ఉన్న చోట నీరు పోయడం కాదు ఎడారిలో నీరు పోసి జీవం నింపిన వాడే నిజమైన నాయకుడని. గోపాలపురంలో జనసేనకు అలాంటి బలం ఇచ్చింది సువర్ణరాజు నాయకత్వమేనని." "ఆర్థిక బలం కాదు.. క్షేత్రస్థాయి అనుభవం, కార్యకర్తలతో అనుబంధమే నిజమైన నాయకత్వానికి ప్రమాణం అని సువర్ణరాజు నిరూపించారని." ఆయనతో పయనించే జనసేనకులు పేర్కొంటున్నారు. వేచి చూద్దాం కాలమే నిర్ణయిస్తుంది ఎవరు ఎవరో?

## మహిళల రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్డిపిఓ



**రంపచోడవరం మే 12. ప్రభాతవార్త.** పోలవరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎస్డిపిఓ ఆధ్వర్యంలో రంపచోడవరం డివిజన్ పోలీస్ కార్యాలయంలో మహిళల రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు మరియు ఐసిడిఎస్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఓ మాట్లాడుతూ మహిళలు అందరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆపద సమయంలో ఇది బాగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే గుడ్ టచ్ బాడ్ టచ్, సైబర్ నేరాలు గంజాయి వంటి మత్తు పదార్థాల వలన జరిగే అనర్థాలు వివరించి తెలియజేశారు. అలాగే అమ్మాయిలు వారి వ్యక్తిగత విషయాలలో జాగ్రత్తగా ఉండాలని ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు లైంగిక దాడులు నుండి ఎలా కాపాడుకోవాలో వివరించారు. మహిళలు సామాజిక మాధ్యమాలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఆంజనేయ స్వామి జన్మదిన వేడుకలు



**ముమ్మిడివరం మే 12 (ప్రభాతవార్త)** ముమ్మిడివరం మండలంలో పలు గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువుగట్టున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంశీ వద్ద ఆలయ అర్చకులు సుదర్శనం శ్రీరామ చిరంజీవి ఆచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం వేకువ జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింధూరార్చన, తమలపాకుల పూజ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముమ్మిడివరంకు చెందిన ప్రముఖ వైద్యులు నేమాని జగన్మోహన్ దంపతులు ఆధ్వర్యంలో పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన అప్పాల నైవేద్యం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అధ్యక్షులుగుత్తుల సాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొమ్మేటి రమణ కుమార్ కట్టా సత్తిబాబు ములపర్తి బాలకృష్ణ కదలి నాగు కమిషనర్ పి రవివర్మ తో పాటు పలువురు కూటమి నాయకులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పల్లవారిపాలెంలోని ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద పాణింగిపల్లి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అలాగే చిన్న కొత్తలంక ,క్రాప చింతలపూడి గాడిలంక, తదితరు గ్రామాల్లో స్వామివారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

# ఇరిగేషన్ కాలువగట్ల పై అక్రమ మట్టి తవ్వకాలు....

## -చోద్యం చూస్తున్న అధికారులు...



**ఆత్రేయపురం, మే, 12,(ప్రభాత వార్త )** మండల పరిధిలోని ర్యాలి గ్రామంలో ఇరిగేషన్ కాలువ గట్లు వెంబడి ర్యాలి శివారు ప్రాంతం లాక్ వియర్ వద్ద మురుగు కాలువలో మట్టి తవ్వకాలు జోరుగా ససాగుతున్న ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు అక్రమార్కులు లక్షలాది రూపాయలు విలువ చేసే మట్టిని జెసిబిలతో తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. గత రెండు రోజుల్లో 200 ట్రాక్టర్ల మట్టిని ఇరిగేషన్ కాలువ గట్లు కబలించి తరలించుకుపోయారని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ తవ్వకాలు వల్ల గట్లు బలహీన పడటంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు దెబ్బతింటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ మేజర్ డ్రైనేజీ శాఖ అధికారులు అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఆత్రేయపురంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...



**ఆత్రేయపురం, మే, 12,(ప్రభాత వార్త )** మండలంలోని హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం బొబ్బర్లంక, వేలిచేరు, ఉచ్చిలి,ర్యాలి, ఆత్రేయపురం, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేకువజామున మేల్కొలుపు అర్చన,పంచామృత అభిషేకాలు, వివిధ సుగంధ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్రేయపురంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్తులతో సహస్రనామా అర్చన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అశేష సంఖ్యలో భక్తులువిచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**కడియం, మే 12:(ప్రభాతవార్త)** మండల కేంద్రం కడియం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్రి సూర్యచంద్రరావు తెలిపారు. ప్రధాన అర్చకులు మురళీమోహన్ సత్యమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు గ్రామమంతా బైక్ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో యువత ఉత్సాహంగా పాల్గొనగా, గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక సందడితో మార్మోగాయి. అనంతరం భజన బృందాలచే నిర్వహించిన హనుమాన్ కీర్తనలు ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసంతో నింపాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గత 60 సంవత్సరాలుగా స్వామివారు నిత్య పూజలు అందుకుంటున్నారని తెలిపారు. భక్తుల సహకారంతో 13 సంవత్సరాల క్రితం ఆలయాన్ని పునర్నిర్మించి, 56 అడుగుల ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు. అప్పటి నుండి ఆలయం ప్రాంతంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా వరుసగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. అలాగే భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ విఘ్నేశ్వర తాపీ పనివారుల సంఘం మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్రి సూర్యచంద్రరావు, కోలా సురేష్, మద్రి శంకర్, చల్లా అంజిబాబు, గుడాల గోవింద్, పెరభతుల సత్యనారాయణ, మోపిదేవి దుర్గారావు, సురవరపు రాము, చిలుకూరి సుబ్బారాజు, పెరభతుల వెంకన్నబాబు, విఘ్నేశ్వర తాపీ పనివారుల సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది..



**గండేపల్లి మే 12 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని మూడు క్లస్టర్లో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చేర్పించారు.రామయ్య పాలెం , నాయికంపల్లి ,యల్లమిల్లి నీలాద్రి రావుపేట,ఎర్రంపాలెం, ఉప్పలపాడు గ్రామాల్లో మండల విద్యాశాఖ అధికారులు కేహెచ్ నాయక్,కే వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లేపల్లి నాయకంపల్లి పర్యవేక్షణలో నిర్వహించారు.11 మంది అంగన్వాడి, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయినారు.ప్రభుత్వం మన ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయుచున్న కార్యక్రమాలు విద్యార్థి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ ఈ కార్యక్రమం జరిగింది ప్రతిరోజు మండలంలో అన్ని క్లస్టర్స్ లో ఈ కార్యక్రమాన్ని జరుపుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చేరే విధంగా మండల విద్యాశాఖ రోజువారి ప్రణాళిక అమలు చేస్తుందని మండల విద్యాశాఖాధికారులు కె. హెచ్.నాయక్, కె. నెంకటరెడ్డి తెలిపారు.

# భక్తులతో సందడిగా మారిన ఆంజనేయ స్వామి ఆలయాలు



**గండేపల్లి మే 12 (ప్రభాతవార్త):** హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిట కిట లాడాయి.మల్లేపల్లి జాతీయ రహదారి పక్కన వేంచేసియున్న అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ పురోహితులు ఆరవిల్లి తాతాజీ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ పుట్టినరోజు వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజాము నుంచి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు సింధూరపు అభిషేకాలు జరిగాయి. స్వామివారిని రాముడు, సీత, లక్ష్మణుడు హనుమాన్ వేష ధారణలతో, కోలాట నృత్యాలు నడుమ జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ గ్రామ మంతట ఊరేగింపు నిర్వహించారు .అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని విధాల ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**గండేపల్లి మే 12టప్రభాతవార్త):** గండేపల్లి మండలం జెడ్.రాగంపేటలో గల జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ టి ప్రణీత్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి నర్సులు అందరికీ బహుమతులు అందించారు. సూపరింటెండెంట్ డాక్టర్ టి ప్రణీత్ మాట్లాడుతూ నర్సుల యొక్క సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**కాకినాడ రూరల్, మే 12 ప్రభాతవార్త:** కాకినాడ రూరల్ మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పవరం,రేపూరు, భవాని కాస్టింగ్ ఎదురుగా వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయల వద్ద ఆంజనేయ స్వామికి విశేష పూజలు జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి పంచామృత అభిషేకాలు, సింధూర పూజ, లక్ష తమలపాకుల తో అర్చన అభిషేకాలు నిత్య హోమాలు నిర్వహించారు. రేపూరు గ్రామంలో పంచముఖ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని ముమ్మిడి బుజ్జి ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.సుమారు 4000 మందికి అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. వేసవికాలం కావడంతో ఆలయాల వద్ద భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, మంచినీళ్ల ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# 'ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్'



**అడ్డతీగల, మే 12, ప్రభాతవార్త** అడ్డతీగల స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సి.హెచ్.సి లో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పి. ఎం.ఎస్.ఎమ్ ఏ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు 62 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు మరియు మందులను పంపిణీ చేశారు.ప్రతి నెలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి నెలా జరుగుతుందని తెలిపారు. గర్భిణీలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, వచ్చిన వారందరికీ ఆసుపత్రి ఆవరణలో రుచికరమైన భోజన సౌకర్యం మరియు ఎండ తీవ్రత దృష్ట్యా చల్లని మంచినీటి వసతి కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ, ప్రసవసమయంలో రక్తం తక్కువ కాకుండా ఉండాలంటే గర్భిణీలు ఎటువంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. ముఖ్యంగా రక్తహీనత రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు.డాక్టర్ అనూష మాట్లాడుతూ, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వాడాలని, నాటు వైద్యం లేదా చెక్క మందుల జోలికి వెళ్లకూడదని హెచ్చరించారు.స్కానింగ్ మరియు పరీక్షలు: గైనకాలజిస్ట్ డాక్టర్ మోమినా గర్భిణీలకు అల్ట్రాసౌండ్ స్కాన్, బీపీ, షుగర్ మరియు యూరిన్ పరీక్షలు నిర్వహించారు. 15 మందికి ఐరన్ లోపం ఉన్నట్లు గుర్తించి వారికి ప్రత్యేకంగా ఐరన్ మరియు కాల్షియం టాబ్లెట్లను అందజేశారు.హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ, వేసవి తాపం దృష్ట్యా గర్భిణీలు బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ వెంట ఉంచుకోవాలని, తలకు క్యాప్ ధరించాలని సూచించారు. మద్యం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకు పంపకుండా ఇంట్లోనే ఉంచాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో ఉన్న గర్భిణీలను గుర్తించి వారికి ఈ పథకంపై అవగాహన కల్పించాలని ఆశా వర్కర్లకు డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# విజన్‌లో వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ




**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త** మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన ఏ. పి. యం. రామాంజనేయులు ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్ పై రెండో రోజు శిక్షణ మంగళవారం జరిగింది. రాబోయే రోజుల్లో మండల మహిళా సమాఖ్యలు మరింత ప్రగతికి ఏ శాఖ సమన్వయంతో ముందుకు వెళ్ళాలనే అంశంపై వార్షిక కార్యాచరణ ప్రణాళికపై డి. పి. యం. ఐ. బి కనకారావు శిక్షణను ఇచ్చారు. శిక్షణలో అంశాలను ఈ నెల 14, 15 తేదీల్లో గ్రామస్థాయిలో శిక్షణను ఇవ్వాలన్నారు. జిల్లా పి. డి. డా. దాసరి రత్నాకరరావు మాట్లాడుతూ శిక్షణలో అంశాలపై ఆ శాఖల సమాచారం గ్రామస్థాయి సమగ్రంగా ఉండాలన్నారు. ఆరోగ్యాన్ని ప్రామాణికంగా తీసుకొంటే గ్రామాల్లో జనాభా, కుటుంబాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎన్ని జరుగుతున్నాయో వాటి సమాచారం ప్రాథమికంగా ఉండాలని వివరించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు ఉన్న కుటుంబాలు, లేని కుటుంబాలు వివరాలు తెలిసి ఉండాలన్నారు. గ్రామస్థాయిలో అన్ని శాఖల ప్రాథమిక సమాచారం తెలుసుకొని రాబోయే శిక్షణలో తెలుపాలన్నారు. రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, జిల్లా పి. డి. డా. దాసరి రత్నాకరరావు, డి. పి. యం. ఐ. బి. కనకారావు, శ్రీనిధి ఏ. జి. యం. ప్రవీణ్ కుమార్, ఏ. పి. ఎంలు రామాంజనేయులు, నీలి సూరిబాబు, స్వామి, భాస్కర్, అరకు, జి. కె. వీధి ఏ. పి. యం లు, ఆరు మండలాల అకౌంటెంట్లు, మండల 59 వి. ఓ ప్రతినిధులు, సీసీలు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# రామనామ స్మరణతో మార్మోగిన గ్రామాలు.

## -పెద వలసలలో ఘనంగా హనుమజ్జయంతి.



**తాళ్ళరేవు ఏప్రిల్ 12 (ప్రభాత వార్త)-** హనుమజ్జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో రామనామ స్మరణ మార్మోగింది. ఈ సందర్భంగా పలు దేవాలయాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు కోలాటం కోలాటం నృత్యాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గాడిమొగ పంచాయతీ పెదవలసల గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ఆలయ కమిటీ బొడ్డు కృష్ణ, బొడ్డు రాంబాబు, బొడ్డు కోదండ, కామాడి శ్రీను, ఓలేటి లోవరాజు, పినపోతు రాంబాబు, చెక్కరాజు, కర్రి శ్రీను, వ్యాఖ్యాత నరసింహ స్వామి, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహకారంతో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వధర్మం ప్రచార కేంద్రం, యానాం గాయత్రి పీఠం వ్యవస్థాపకుడు మల్లాడి వసంతరావు శిష్య బృందం కు చెందిన యానాం, గిరియాం పేట, చిన వలసల, పెదబొడ్డు వెంకటాయపాలెం, కోరంగి, కోలాట మహిళా బృందాలు నిర్వహించిన కోలాటం నృత్యాలు అలరించాయి. రఘుకుల తిలకా రారా... నిన్నెత్తి ముద్దులాడెదరా... అంటూ కోలాట బృందం పాడిన పాటలు ఆహుతులను అలరించాయి. తాళ్లరేవు బైపాస్ అయ్యప్ప స్వామి ఆలయం ఎదుట ఉన్న హనుమాన్ విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేశవ స్వామి కాలనీ హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జార్జి పేట హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాగ్రామాన హనుమాన్ జయంతి



**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలంలో మంగళవారం గ్రామాగ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చికిలింత గ్రామంలో హనుమాన్ జయంతి పూజలు ఉదయం నుండే ప్రారంభించారు. ఆంజనేయస్వామికి సిందూరంతో పూజలు చేసి వడమాల, తమలపాకుల మాలలను వేశారు. భజనలను చేశారు. చదల గౌరమ్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రామస్తులు ఐక్యంగా భక్తిశ్రద్ధలతో పూజలను చేశారు. ఉర్లాకులపాడు గ్రామంలో హనుమాన్ జయంతి పూజలను చేశారు. జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, కోసూరి మల్లిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జర్తా రమణ, కోసూరి అప్పలరాజు, తీగల అప్పారావు, భారీగా భక్తులు పాల్గొన్నారు. కరుదేవపాలెం, కొమరాపురం, వాతంగి, ఏ. బి. కాలనీ, జడ్డంగి, రాజవొమ్మంగి, అప్పలరాజుపేట, ప్రతీ గ్రామంలో హనుమాన్ పూజలు జరిగాయి. హనుమాన్ నామస్మరణతో భజనలు సాగాయి.

# జగ్గంపేటలో రూ. 21 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన...

## -జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్:



**జగ్గంపేట, మే 12 (ప్రభాతవార్త )** పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య, ఆర్థిక అవసరాలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు.మంగళవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 16 మంది లబ్ధిదారులకు రూ. 21 లక్షల విలువైన నగదు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, "ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచే మహోన్నత సంస్కృతి తెలుగుదేశం ప్రభుత్వానిది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమే పరమావధిగా పాలన సాగిస్తున్నారు అని. అనారోగ్యంతో బాధపడే ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారు" అని కొనియాడారు.జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన కృషి వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో కులమతాలు, పార్టీల భేదాలు లేవు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తున్నాం. ఇదే మా ప్రభుత్వ విధానం, ఇదే మా నాయకుల లక్ష్యం అని నవీన్ స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశి బాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బు,బస్వా చినబాబు, వేములకొండ జోగారావు టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం, నాయకుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేశారు.

# జగ్గంపేటలో శ్రీ హనుమాన్ శోభా యాత్ర

## -భారీ బైక్ ర్యాలీతో భక్తి ప్రభంజనం:



**జగ్గంపేట, మే 12 (ప్రభాతవార్త)** హనుమాన్ జయంతి సందర్భంగా జగ్గంపేటలో శ్రీ హనుమాన్ శోభా యాత్ర కమిటీ ఆధ్వర్యంలో భక్తి, శక్తి, ఐక్యతకు ప్రతీకగా భారీ బైక్ ర్యాలీ అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై కాషాయం రంగు హనుమాన్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. భక్తి పరవశత తో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన యాత్ర మెయిన్ రోడ్, కోనేరు, పల్లపు వీధి, చెరువు గట్టు, సినిమా సెంటర్ మీదగా పాత పోలీసు స్టేషన్ వరకు కొనసాగింది. మార్గమంతా "జై హనుమాన్! జై శ్రీరామ్!" నినాదాలతో దద్దరిల్లింది. భారీ భక్తజన సందోహంలి: కాషాయ జండాలతో, భక్తి పారవశ్యంతో తరలివచ్చిన దైవభక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభా యాత్రను విజయవంతం చేశారు. యాత్ర అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, ప్రాంతమంతా భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో శోభాయాత్ర కమిటీ సభ్యులు స్వామి పాబోలు ,పల్లా రాము,ఏనుగు సుబ్రహ్మణ్యం (ఖండ కార్యవాహ), ఈగల సూర్యనారాయణ మాష్టారు, ఎం వెంకట సూరి, మాతంశెట్టి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**గండేపల్లి మే 12(ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మల్లేపల్లిలో రామకుర్తి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు, శీతల పానీయాలు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో మంచి సేవా కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమ్మా శ్రీను, మాదారపు వీరబాబు, గణేష్,జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కర్బలా యాత్రికులకు ఘన వీడ్కోలు



**మామిడికుదురు.మే12(ప్రభాతవార్త)** ఇరాక్,ఇరాన్ దేశాలలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి నగరం,మామిడికుదురు గ్రామాలకు చెందిన యాత్రికుల బృందం మంగళవారం బయలుదేరింది.వీరికి గ్రామస్తులు స్థానిక పంజేషా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి వీడ్కోలు పలికారు.18 మంది సభ్యుల బృందం నగరం నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళింది. అక్కడి నుంచి(కార్వానఏ జైనుల్ ఆబేదీన్)టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్న ఇరాక్ లోని కర్బలా,కూఫా, నజఫ్ సామెరా ఇరాన్లోని మష్హద్,ఖుమ్ పట్టణాలలో ఉన్న పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. సుమారు 23 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుంది.ముస్లిం మతస్తుల ఆరాధ్యదైవం హజ్రత్ ఇమామ్ హుస్సేన్ తోపాటు 72 మంది కుటుంబ సభ్యులు వీరమరణం పొందిన ప్రాంతాలు(పుణ్య స్థలాలు)వీటిలో ఉన్నాయి.ఈ యాత్రికుల బృందానికి మీర్ హసన్ మషద్ది,అన్వర్ తాహెర్ హుస్సేన్,అన్వర్ నవాబ్ జాని,అలంధార్ అబ్బాస్, మీర్ ఫఖర్ అలీ,అబ్రార్ హుస్సేన్, సాగర్ హుస్సేన్ మషద్ది,మాక్సూద్ అలీ కాషానీ తోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వాడ వాడలా హనుమజ్జయంతి వేడుకలు



**మామిడికుదురు.మే12(ప్రభాతవార్త)** మండల పరిధిలోని గ్రామాల్లో వాడ వాడలా హనుమజ్జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మామిడికుదురు శివ కేశవుల ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయునికి ఏకాదశాహుల అభిషేకం వేడుకగా జరిగింది. స్వామివారికి తమలపాకులు,గంధసింధూరం విశేషార్చన జరిపించారు.భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కంచివారిపాలెంలో ఏకాహదీక్షా మహోత్సవం వైభవంగా జరిగింది.అప్పనపల్లి మొల్లేటివారి పాలెంలో శ్రీ భక్తాంజనేయ విగ్రహ ప్రతిష్ట కన్నుల పండుగలా జరిగింది. నగరం,పెదపట్నం,గెద్దాడ,మొగలికుదురు,అప్పనపల్లి,బి.దొడ్డవరం,పెదపట్నంలంక,లూటుకుర్రు,మాకనపాలెం,ఈదరాడ,కొమరాడ,పాశర్లపూడి,పాశర్లపూడిలంక,మగటపల్లి,గోగన్నమఠం గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బలిజిపాడులో కాంతం మెమోరియల్ క్రీకెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రాజవొమ్మంగి, మే 12, ప్రభాతవార్త** వంచంగి పంచాయతీ బలిజపాడు గ్రామంలో వంచంగి పంచాయితీ మాజీ సర్పంచ్ స్వర్గీయ కూంట్రూ కాంతం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. కాంతం కుమారుడు అర్జున్, యూత్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైస్సార్సీపీ రంపచోడవరం నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆధ్య రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్రీడారంగంలో యువత ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. యువత చెడు మార్గాల నుంచి దూరం చెయ్యాలనే సంకల్పంతో ప్రతి గ్రామంలోనూ చేసే ఇలాంటి క్రీడలను నిర్వహణకు తనవంతు పూర్తి సహకారాలు అందిస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మిల సలహా సహకారాలతో యువతకు మరింత సహాయ సహకారాలు అందిస్తానని రమేష్ వెల్లడించారు. ఈ టోర్నమెంట్ కి 35 టీమ్ లు పాల్గొననున్నట్లు అర్జున్, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆధ్య రమేష్, కూంట్రూ అర్జున్, చవల జయబాబు, పిసా సెక్రెటరీ యం. నాగబాబు, రాజవొమ్మంగి మండల జనసేన యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్, వాతంగి మాజీ ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, గ్రామపెద్దలు కూంట్రూ మాణిక్యం, కూటమి నాయకులు మిరియం వంశీ, జర్తా సత్తిబాబు, కాకురి. రాశీబాబు, నందా రాంబాబు, వంఛంగి పంచాయితీ మాజీ సర్పంచ్ తమదాల సత్యనారాయణ, కొర్రాబు శ్రీనురెడ్డి, మఠం శేఖర్ బాబు, మఠం. రత్నబాబు, వార్డు మెంబర్స్, గ్రామపెద్దలు యువత పాల్గొన్నారు

# వైద్యరంగంలో కీలకమైన పాత్ర నర్సులదే..

## - కోతులగుట్ట సిహెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు



**కూనవరం, మే 12, ప్రభాతవార్త :** వైద్య రంగంలో కీలకమైన పాత్ర నర్సులదేనని, ప్రజల ఆరోగ్య రక్షణలో అందించే తోడ్పాటు వెలకట్టలేనిదని కూనవరం మండలం కోతులగుట్ట సిహెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవ కార్యక్రమాన్ని ఈ వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలోని నర్సులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఫ్లోరెన్స్ నైటెంగిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని మే 12 న ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ ఏటా నిర్వహిస్తారని అంటూ, వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకువచ్చిన ఫ్లోరెన్స్ నైటెంగిల్ పుట్టినరోజు సందర్భంగా జరుపుకోవడం గర్వకారణమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ సి వైద్యులు డాక్టర్ సి. తేజ, డాక్టర్ ప్రజ్వల, హెడనర్సు బి. బొజ్జి, రాజమణి, నరసమ్మ, అమరావతి, తులసి, తుష్టి జోగారావు, శ్రీనివాసరెడ్డి, రమేష్, సత్యవాణి, జానీ, ప్రసాద్, దిలీప్, అంజిబాబు, కన్నమ్మ, సుమిత్ర, లక్ష్మి, బద్రమ్మ, అఖిల్, బాపిరాజు భద్రకాళి, పావని, సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అనపాల ఆంజనేయులు రెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ, రస్నా పంపిణి



**కాకినాడ రూరల్, మే 12 (ప్రభాతవార్త):** రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ పరిధి లో అనపాల భాస్కర్ రెడ్డి అప్పల నరసమ్మ దివ్య ఆశీస్సులతో అనపాల ఆంజనేయులు రెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీఐసి ఇండస్ట్రియల్ ఏరియాలో గత 25 సంవత్సరాల పాటు నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు సంపత్ ,శైలజా,గాయత్రి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రిబ్బన్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీకి సాలువ కప్పి ఆంజనేయ రెడ్డి సత్కరించారు. ఎమ్మెల్యే నానాజీ బాటసారులకు, ఆంజనేయస్వామి భక్తులకు రస్నా ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీరుస్తూ మజ్జిగను పంపిణీ చేస్తున్నఆంజనేయులు రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇచ్చి ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాయుడు అనిల్ , కుడిపూడి బాలాజీ ,అనపాల స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఎపిఐఐసి జోనల్ కార్యాలయం నిర్మాణానికి కృషి చేస్తాం.

## -ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ.




**కడియం, మే 12 ( ప్రభాతవార్త)** కాకినాడలో గల ఎపిఐఐసి కార్యాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎపిఐఐసి డైరెక్టరు మార్గాని సత్యనారాయణ అన్నారు. ఎపిఐఐసి డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి మొదటసారి కాకినాడలో గల జోనల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి, పుష్ప గుచ్ఛం ఇచ్చి సాలువతో సత్కరించారు. అనంతరం కార్యాలయంలో పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పోలవరం జిల్లాలకు సేవలను అందిస్తున్న జోనల్ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో త్వరితగతిన కొత్త కార్యాలయ నిర్మాణము చేయవలసినదిగా సిబ్బంది కోరడంతో సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను ఎపిఐఐసి చైర్మన్, ఎండిలు దృష్టికి తీసుకువెళ్లి కొత్త కార్యాలయము నిర్మాణముకు తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని మార్గాని హామీ ఇచ్చారు.

# జిల్లా ఎస్పీచే పోలీసు కౌన్సిలింగ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే12 (ప్రభాతవార్త).** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం 103 మంది పోలీసు సిబ్బందికి బదిలీల ప్రక్రియను జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ చేపట్టారు. వారిలో 9 మంది ఏఎస్సైలు, 10 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 84 మంది కానిస్టేబుళ్లు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయ్యారు. వీరంతా ఒకే పోలీస్ స్టేషన్ లో 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని ఉన్నారు.బదిలీల ప్రక్రియలో వీలైనంత వరకు అందరికీ కోరుకున్న చోట పోస్టింగ్ కల్పించినందుకు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎంవివి సత్యనారాయణ మూర్తి, సీసీ ఎస్ రాంబాబు, ఎ సెక్షన్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ పీ వీ ఎస్ డి సుబ్రమణ్యం,ఎం ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 6లో

## మంత్రి కందుల దుర్గేష్‌కి పటిక తులాభారం



**కడియం ,మే 12 ( ప్రభాతవార్త)** కడియం మండలం కడియపులంకలో రాష్ట్ర సినీ, ఫోటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ "పవర్ స్టార్" అయితే, తమ అభిమాన నేత దుర్గేష్ "పొలిటికల్ స్టార్" అంటూ అభిమానులు అడుగడుగునా నిరాజనాలు అర్పించారు. హనుమాన్ జయంతి సందర్భంగా కడియపులంకకు చెందిన అభిమాని దుర్గారావు, గత అసెంబ్లీ ఎన్నికల్లో దుర్గేష్ విజయం సాధించి మంత్రి పదవి చేపడితే తులాభారం వేస్తానని స్థానిక ఆంజనేయస్వామికి మొక్కుకున్నారు. ఆ కోరిక నెరవేరడంతో మంగళవారం మంత్రికి 85 కిలోల బెల్లం పటిక కుండులతో తులాభారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి జిల్లాల ప్రజల అభిమానానికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజల ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన అధికారాన్ని ప్రజలకే అంకితం చేస్తానని అన్నారు.తులాభారం నిర్వహించిన అభిమాని దుర్గారావు మాట్లాడుతూ, "రాజకీయ నాయకులు వేరైనా... మంత్రి దుర్గేష్ వేరు. ఆయనలో ఎలాంటి అహంకారం లేదు. అధికార దర్పం అసలు కనిపించదు. సాధారణ నాయకుడిగా ఎలా ఉంటారో, మంత్రిగా కూడా అలాగే ప్రజలతో మమేకమవుతున్నారు" అని కొనియాడారు.అంతకుముందు మంత్రి దుర్గేష్ బుర్రిలంకలోని ఆంజనేయస్వామిని దర్శించుకుని, వేదపండితుల ఆశీర్వచనం పొందారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి కమిటీ చైర్మన్ పుల్లా అబ్బులు, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, మండల పరిషత్ అధ్యక్షుడు వెలుగుబంటి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పంతం గణపతి, రాజమహేంద్రవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, ఐఎన్ఏ మాజీ అధ్యక్షుడు పల్లా సుబ్రమణ్యం, కడియపులంక సొసైటీ చైర్మన్ గట్టి నరసయ్య, జనసేన నాయకులు చిక్కాల బాబులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.

**- డిఇఓ వాసుదేవరావు.**



**కడియం, మే 12 ( ప్రభాతవార్త)** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డిఈవో కే వాసుదేవరావు అన్నారు. ప్రభుత్వ బడి పిలుస్తుంది రా కార్యక్రమంలో భాగంగా కడియం మండలం దుళ్ళ ప్రధాన వీధుల్లో మన సంకల్పం,విద్యా ప్రగతి అనే నినాదంతో డిఇఓ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 2026 – 27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో అధిక సంఖ్యలో పిల్లల్ని చేర్పించి బలోపేతం చేయాలని డీఈవో అన్నారు. ర్యాలీలో భాగంగా పలువురు చిన్నారుల తల్లితండ్రులకు చదువుపై అవగాహన కల్పించి పలువురు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట విద్యార్థులకు కిట్టును ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు చేపట్టి ఉచిత విద్యతోపాటు ఎటువంటి రుసుం చెల్లించకుండా యూనిఫార్మ్,బుక్స్,బూట్లు విద్యార్థులకు అవసరమైన కిట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. డిజిటల్ విద్య, నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంటి పథకాలు ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కడియం మండలంలో 5 పైబడిన వయస్సు గల 440 మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్చుకోవలసి ఉండగా, ఇప్పటివరకు కేవలం 123 మాత్రమే ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు జరిగాయని మిగిలిన సంఖ్యను సత్వరంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ యం.మణికుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. సంధ్యా సుధ, బి. సుధ,కె. జయలక్ష్మి, పాల్ విజయ్ కుమార్, డేవిడ్, శరత్ సి.ఆర్. పిలు, పి.టి.ఐలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి జాతర మహోత్సవం, తీర్థం..



**అంబాజీపేట, మే 12, (ప్రభాతవార్త):** మండలంలోని కె.పెదపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీరాజేశ్వరి రావులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారిని దర్శించుకుని చలివిడి పానకాలు, ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అమ్మవారి ఉయ్యాల సేవలో గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సోమవారం రాత్రి అమ్మవారి పూజఘటాలను పురవీధుల్లో ఊరేగిస్తూ జాతర నిర్వహించారు.జాతరలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం రాత్రి రాష్ట్ర అటవీ ఐటీ సలహాదారుడు పెన్మమరెడ్డి నాగబాబు అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ పత్తి దత్తుడు, చిక్కం యేసుబాబు,గుద్దటి శ్రీను, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, మంద రాజేష్, ఈతకోట పెద్దిరాజు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, గొలకోటి నరేష్,రాయపురెడ్డి సత్యనారాయణ, వంగ చిన్న తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి..



**అంబాజీపేట, మే 12, (ప్రభాతవార్త):** హనుమజ్జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట పశువుల సంతలో భక్తాంజనేయస్వామి, కొర్లపాటివారిపాలెంలో దాసాంజనేయస్వామి, పెద్దవీధిలోని నాగమల్లె చెట్టు వద్ద ఉన్న దాసాంజనేయస్వామి, గంగలకుర్రు అగ్రహారం ముషిణివారిపాలెం హనుమాన్ సెంటర్ లోను, ఇరుసుమండలోని భక్తాంజనేయ స్వామి, వ్యాఘ్రేశ్వరం, మాచవరం, గంగలకుర్రు, వక్కలంక, ముక్కామలలో ఆంజనేయ స్వామికి లక్ష తులసి, తమలపాకుల పూజ, సింధూర పూజలు నిర్వహించారు. పోతాయిలంకలో భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ ప్రాంగణాల వద్ద భారీ అన్నసమారాధన జరిపారు. పసుపల్లిలో సీతారామ పట్టాభిషేకం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధనలు జరిపారు. అంబాజీపేట పశువుల సంతలో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ వద్ద మంగళవారం నుండి శనివారం వరకు ఐదు రోజులు సుందరకాండ పారాయణం జరుగుతుందని, 15న శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన చేపట్టనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..



**అంబాజీపేట, మే 12, (ప్రభాతవార్త):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి రేకుల షెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇసుకపూడి మెరకపేటకు చెందిన బాల రమేష్ (50) రాజమహేంద్రవరంలో ఓ ప్రైవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 6న రాజమహేంద్రవరం నుండి స్వగ్రామమైన మెరకపేటకు తన ఒక్కడే వచ్చాడని పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులకు కలత చెందిన రమేష్ ఈ నెల 11న తన ఇంటి వెనుక ఉన్న రేకుల షెడ్డులో ఉరి వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని సమీప బంధువు చూసి రాజమహేంద్రవరంలో ఉన్న మృతుడి భార్యకు సమాచారం అందించారన్నారు. మృతుడికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బండారు జన్మదిన వేడుకులకు భారీ ఏర్పాట్లు..

**-మండల టీడీపీ అధ్యక్షులు. కూసంపూడి.**



**ఆత్రేయపురం, మే, 12,(ప్రభాత వార్త )** కొత్తపేట నియోజకవర్గం శాసన సభ్యులు బండారు సత్యనందరావు జన్మదిన వేడుకలు ఈ నెల 15న ఘనంగా నిర్వహించెందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం లొల్ల లాకుల వద్ద మండల టీడీపీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. త్వరలో జరగబోయే నియోజకవర్గ జిల్లా మినీ మహానాడు కు మండలం నుండి అత్యధికంగా నాయకులు కార్యకర్తలు రావాలని ఆయన కోరారు. అలాగే నెల్లూరులో జరిగే మహానాడుకు అత్యధికంగా మండలం నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలి వెళ్లాలన్నారు. 15న శుక్రవారం లొల్ల లాకుల వద్ద బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలకు మండల గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అమలాపురం అర్బన్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు పాల్గొని 15న జరిగే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని అందుకు గ్రామాల్లో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆ యా గ్రామాల ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, ముదునూరి రామభద్రరాజు, జుజ్జువరపు హరిబాబు, దొడ్డపునేని త్రినాథ్, పాలింగి రవిచంద్ర, నాగిరెడ్డి సత్యనారాయణ, తోట రజిని, పెండెం వెంకన్న, మెర్ల లక్ష్మీపతి, ముదునూరి నరేంద్ర రాజు, జాన వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మనసు పరిమిళించేనే!.. తనువు పులకరించేనే!



**మోతుగూడెం ప్రభాతవార్త మే:12** ప్రకృతి అమ్మా లాంటిది అమ్మ లలానలో ఓ మైమరపు తలపిస్తుంది. అమ్మ అనే పిలుపులో ఓ ఆనందానుభూతితో మన మనస్సును పులకిరింపచేస్తుంది.అందుకే అంటున్నా ప్రకృతి అమ్మా లాంటిదే!అని.పోలవరం జిల్లా చింతూరు మండలం మోతుగూడెం అంటేనే ఎన్నెన్నో ప్రకృతి అందాలకు పుట్టిల్లులా టూరిజం స్పాట్ లా భాషిల్లుతుంది!!పర్యాటకులు తాకిడితో పొల్లూరు జలపాతం అఖండా షుటింగ్ స్పాట్ (మొసల్లావాగు) పుష్ప బ్రిడ్జి ఆ దగ్గరలోనే ఉన్నా పోరుబాయి జలాశయం లోకి (బెల్ మోతు) దగ్గరకు కెనాలు ద్వారా గల గలా పరుగులు ఉరుకుల సవ్వడులు చేస్తూ జలధార పొంగులు తో ప్రవహించే సీలేరు నది !! ఆ అందాలన్ని ఆ ప్రక్కనే ఉన్నా కొండగుట్టలపై బాటలో నుంచి చూస్తుంటే మన మనస్సు పరిమళించకుండా ఎలా ఉంటుంది!!వేసవిలో ఈ పచ్చని ప్రకృతి లో ఎత్తైన పచ్చని కొండగుట్టల నడుమ చల్లగాలి లో చేదతీరుతూ ఈ అందాలన్నీ కలగలపి కనువిందు చేసేలా చూస్తుంటే ఈ దృశ్యం మనల్ని పదే పదే చూస్తుఉండేలా ఈ అందానికి బంధం వేసేలా హయిగా ఉంది కధు. తనువు పులకరించేనే అన్నట్లు ధాశరధి,వేటూరి సిరివెన్నల లాంటి మహనీయుల భావనలలో వర్ణణలా ప్రకృతి భలే ఉందికధూ!

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పై అవగాహన.. ఫిర్యాదుల స్వీకరణ..



**ప్రత్తిపాడు, మే 12 (ప్రభాతవార్త):** విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసమే వినియోగదారుల సేవా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ మాజీ న్యాయమూర్తి బి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక మినర్వా ఐ.టి.ఐ ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్తిపాడు విద్యుత్ సబ్ స్టేషన్ లో జగ్గంపేట ఈ ఈ బి. వీరభద్రరావు, ప్రత్తిపాడు ఏఈ ఏ. శ్రీను తదితరుల ఆధ్వర్యంలో సిజిఆర్ఎఫ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు వినియోగదారుల ఫోరం సమావేశం నిర్వహించారు. లో వోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్లు, శిధిలవ స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ప్రతిపాడు లో 30 ఇళ్లకు విద్యుత్ సరఫరా అందించాలని, ఇలా సిజిఆర్ఎఫ్ బృందానికి 12 ఫిర్యాదులు అందాయి. అనంతరం సిజిఆర్ఎఫ్ చైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో లోపాలు, బిల్లుల వ్యత్యాసాలు ఇతర సేవలలో జాప్యం జరిగితే వినియోగదారులు ఫోరాన్ని ఆశ్రయించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా 1912కు ఫిర్యాదు చేయాలి, ?ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు వినియోగదారులు మొదట 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, అక్కడ 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఒకవేళ అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే మాత్రమే విశాఖపట్నంలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఫిర్యాదు కోసం నేరుగా రావాల్సిన అవసరం లేదని, వాట్సాప్ (94400 14734), ఆన్‌లైన్ లేదా పోస్ట్ ద్వారా పంపవచ్చని సూచించారు.నిర్ణీత కాలపరిమితిలో తీర్పు ఫోరంకు అందిన ఫిర్యాదులను రిజిస్టర్ చేసిన 60 రోజుల్లోపు తుది తీర్పు వెలువరిస్తామని స్పష్టం చేశారు.ఈ ఫోరంలో చైర్మన్‌తో పాటు టెక్నికల్ మెంబర్ జి.చాముండి, ఫైనాన్స్ మెంబర్ సుబ్బారావు, ఇండిపెండెంట్ మెంబర్ మురళీకృష్ణ సభ్యులుగా ఉండి సమస్యలను విచారిస్తారు.ఈ ఫోరం ఇచ్చే తీర్పు జిల్లా కోర్టు ఉత్తర్వులతో సమానమని, దీనిని అమలు చేయాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉంటుందని తెలిపారు.వినియోగదారులకు నష్టపరిహారంప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంలో జాప్యం జరిగితే శాఖ తరపున వినియోగదారులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.లో వోల్టేజ్ సమస్య కు 15 రోజుల్లోపు పరిష్కరించాలని,ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు ఆలస్యమైతే రోజుకు రూ.100 చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. కరెంట్ పోతే 6 గంటల్లోపు సరఫరా పునరుద్ధరించాలి.ఇప్పటివరకు తమ ఫోరం పరిధిలో 9,888 కేసులు రాగా, 136 కేసుల్లో సుమారు రూ. 21,56,200 నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కేవలం 174 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, త్వరలోనే వాటిని కూడా పరిష్కరిస్తామని చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ టెక్నికల్ డిఇ, జగ్గంపేట ఏడిఈ మలాకి, ఏలేశ్వరం, కిర్లంపూడి శంఖవరం, రౌతులపూడి మండలాల ఏఈలు మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది మరియు స్థానిక వినియోగదారులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి,శోభాయాత్ర



**కె. గంగవరం, మే 12,(ప్రభాతవార్త):** వైశాఖ మాస హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగవరం గ్రామం భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో తుమ్మూరి వీరాంజనేయులు కుటుంబ సభ్యులు, సాయి శ్రీనివాస్ దంపతులు, పెండ్యాల అఖిలేష్ దంపతులు సహస్ర గంధ సింధూర పూజ, తమలపాకు పూజ, అభిషేకాలు పండితులు, అర్చకులు సుదర్శనం లక్ష్మీనారాయణ చార్యులు (దొరబాబు),అంగర శ్రీనివాసచార్యులు, పవన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి ప్రసన్నాంజనేయ స్వామి వారి శోభాయాత్ర మంచెం ఆంజనేయ మూర్తి( చినబాబు) ఆధ్వర్యంలో గంగవరం గ్రామం చేరుకోగా భక్తాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఘన స్వాగతం పలికారు. శోభాయాత్రలో వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెంటపాటి వీర ప్రతాప్, కంటే అబ్బు, పేరాబత్తుల నాగేశ్వరరావు, పెంటపాటి శ్రీనివాస్,అచ్యుత్, కర్రి హరి కుమార్, గంగాపాత్రల శ్రీ తిరుపతిరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, పిల్లి శ్రీనివాస్, దునే ఏసు, శ్రీను గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మపురి,బట్లపాలిక, పాతకోట, దంగేరు, సత్యవాడ, పామర్రు,సుందరపల్లి, పలు ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఊడిమూడి, తామరపల్లి గ్రామాల్లో పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మన్యం ఆదివాసీ గిరిజన సాంప్రదాయాలను కాపాడుకుందాం



**వి.ఆర్.పురం,మే12, ప్రభాతవార్త** తరతరాలుగా వస్తున్న ఆదివాసీ గిరిజన ఆచార, సంస్కృతి, సాంప్రదాయాలను రేలా ఉత్సవాల సాక్షిగా ప్రదర్శించి, వాటిని కాపాడుకుందామని, ఆదివాసీ గిరిజన సంఘం (ఎజిఎస్) సీనియర్ నాయకులు సున్నం.రాజులు పిలుపు నిచ్చారు. ఈ నెల 24,25,26 తేదీలు మూడు రోజులపాటు, రంపచోడవరంలో జరుగనున్న రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతు, మంగళవారం గ్రామాల్లో విస్తృత ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని చొక్కనపల్లి గ్రామంలో ఎ.జి.ఎస్ నాయకులు తోడెం.రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఎ.జి.ఎస్ సీనియర్ నాయకులు సున్నం.రాజులు పాల్గొని మాట్లాడారు. రేలా ఉత్సవాల ముఖ్య ఉద్దేశం, ఉత్సవాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు దోపిడీకి గురవుతున్నారన్నారు. ఇకనైనా గిరిజనులు మేలుకొని, గిరిజన చట్టాలను కాపాడుకుంటు, హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. అందుకోసం ప్రతీ ఇంట నుండి రేలా ఉత్సవాలకు వేలాదిగా తరలాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సోయం.చినబాబు, చిన్న మట్టపల్లి ఎంపిటిసి పూనెం.ప్రదీప్ కుమార్, కారం.సుందరయ్య, మొట్టం.గంగరాజు, గొంది.దారయ్య, పులి.ధర్మరాజు, పులి.సీతమ్మ, సోడి.బూబమ్మ, ఆత్మకూరి.కాంతారావు, పూసం.రవి వర్మ, కారం.రాజులు, వనం.రామకృష్ణ, తొడం.సీతారాములు, కెచ్చల.భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5 కోట్లతో రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



**పెదపూడి.ప్రభాతవార్త** పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో పైన – కాకినాడ ఆర్ అండ్ బి రోడ్ అభివృద్ధి చేయడం కోసం 5 కోట్ల రూపాయలతో పైన – ఏపీ త్రయం వరకు రోడ్ అభివృద్ధి చేయడంకోసం శంకుస్థాపన చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.పెదపూడి మండలం గొల్లలమామిడాడలో రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన అనంతరం పెదపూడి మండలానికి అత్యంత కీలకమైన పైన – కాకినాడ రోడ్ ను పెదపూడి, మామిడాడ మీదుగా 2014–19 హయాంలో అభివృద్ధి చేయడం జరిగింది. ఆనాడు అభివృద్ధి చేసింది ఈనాటికి కొన్ని చోట్ల చెక్కుచెదరకుండా ఉశీది.ఈవేళ నియోజకవర్గంలో దాదాపుగా అన్ని రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది.ఈ రోజు 5 కోట్లు రూపాయలతో పైన –కాకినాడ రోడ్ అభివృద్ధి చేయడం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.ఇది అనేక అవంతారాల తరువాత ఎటకేలకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. కాకినాడ – పైన రోడ్ కాకినాడ జిల్లా కి బదులు తూర్పుగోదావరి జిల్లా అని పడటంతో ఆ టెక్నికల్ ఇషఉ్యను నాలుగు నెలలకు సాల్వ్ చేసి టెండర్స్ కి పిలవడం కాంట్రాక్టర్ పనులు మొదలు కావడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో అభివృద్ధి అంటే సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగింది కానీ ప్రజలు అవన్నీ దాటి ఈరోజు కూటమికి అవకాశం ఇవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం అభివృద్ధిని,సంక్షేమాన్ని సమంతరంగా మేళవించి సూపరిపాలన అందించడం జరుగుతుంది.అభివృద్ధి అనేది నిరంతరం ప్రక్రియ ఒక చోట చేస్తే ఇంకో చోట పడవడం జరుగుతుంది ఇది నిరంతరం జరుగుతుంది.ఈ ఒక =డదీ రోడ్ తప్పించి నియోజకవర్గంలో అన్ని రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది.ఈ రోజుతో నియోజకవర్గంలో అన్ని ప్రధానమైన రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది.ఇదే విధంగా ఈ మూడు సంవత్సరాలకాలంలో అభివృద్ధి చేసి ప్రజల మన్నలను పొశీదడం జరుగుతుందని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు,గొల్లల మామిడాడ గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పెదపూడి.ప్రభాతవార్త** అతి బలవంతుడు, అంజనీపుత్రుడు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక అభిషేకములు పూజలు నిర్వహించారు.పెదపూడి మండలం వ్యాప్తంగా 18 గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. అపర భద్రాద్రిగా పేరుందిన గొల్లల మామిడాడ కోదండ రామాలయంలోని ఆంజనేయస్వామికి,అయ్యప్ప స్వామి దేవాలయంలోని పంచముఖ ఆంజనేయ స్వామికి, గండ్రేడులోని సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి,బోడా వారి వీధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి, ఏడు వారాల వెంకన్నగా పేరుందిన గుమ్మడికాయలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆంజనేయ స్వామి వారికి అలాగే మండలం వ్యాప్తంగా 18 గ్రామాల్లో వెలసినటువంటి ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకములు, సప్త నదీ జలాభిషేకములు, గంధ సింధూరం అభిషేకములు ,తమలపాకు అభిషేకములు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు ఆరవిల్లి సుందర వీర రఘురామ్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి పూజించడం వల్ల శక్తి యుక్తులు కలగడమే కాక పీడల నివారణ కూడా కలుగుతుందని గాలిదోషములు ఉండవని వివాహం కాని వారికి వివాహం తొందరగా జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కరకుదురు గ్రామంలో దత్తుడ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తి భగవాన్ రెడ్డి, మెడపాటి సాయి బాబా రెడ్డి, నల్లమిల్లి అనంతపద్మనాభ సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి మోహన రామ గంగాధర రెడ్డి, కరకుదురు దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పోలీసుల అవగాహన సదస్సు

**-చట్టాలపై మహిళలకు వివరించిన ఎస్సై**



**కాట్రేనికోన, మే 12 (ప్రభాత వార్త):** మండలంలోని బాలవారిపేట గ్రామంలో ఎస్ఐ అవినాష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అవినాష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, మహిళా భద్రత, గంజాయి వంటి అంశాలపై ఉపాధి హామీ కూలీలకు వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి కష్టాలు - రాత్రి వేళ క్షేత్రస్థాయిలో ఎంపీడీఓ పరిశీలన

**-అనధికారిక మోటార్ల తొలగింపునకు ఆదేశం**



**కాట్రేనికోన, మే 12 (ప్రభాత వార్త):** వేసవి కారణంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో ఎంపీడీఓ రాజేశ్వర్ రావు తామర చెరువు ప్రాంతాన్ని సోమవారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న త్రాగునీరు సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. వీధి కుళాయిలకు అనధికారికంగా మోటార్లు అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవడమే నీటి ఎద్దడికి ప్రధాన కారణమని మహిళలు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎంపీడీఓ రాజేశ్వర్ రావు తక్షణమే నోటీసులు జారీ చేసి అనధికారిక మోటార్లను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మహాసభలో 14 తీర్మానాలు ఆమోదం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే12,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభలలో భాగంగా రెండవ రోజు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత సీనియర్ కామ్రేడ్ కేతా సూర్యారావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపంకు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి కామ్రేడ్ సునీల్ చోప్రా కామ్రేడ్ ఆర్ సత్యనారాయణ కామ్రేడ్ మురాల రాజేష్ కామ్రేడ్ పశ్చిమాల వసంత కుమార్ కామ్రేడ్ కుడుపూడి రాఘవమ్మ చత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో రెండో రోజు సభ ప్రారంభించారు. తొలుత ఆహ్వాన సంఘం అధ్యక్ష ఉపన్యాసం మాజీ శాసన మండల సభ్యులు ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ .వి)చేశారు. ఈ సందర్భంగా ఐ.వి మాట్లాడుతూ విభజన ఆంధ్ర ప్రదేశ్ 28 జిల్లాల నుండి జిల్లా కేంద్రం అమలాపురం వచ్చిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులందరికి, అతిథులకు ఆహ్వాన సంఘం తరపున ఆహ్వానం పలుకుతున్నామనీ ఆయన తెలిపారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 14 తీర్మానాలు ప్రవేశపెట్టి అనంతరం ఆమోదింప చేశారు. గర్భంలో వ్యవసాయ కారము సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.లోక్ నాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ వీ .రాణి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ డిఈ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే12,ప్రభాతవార్త** కాంట్రాక్టర్ వద్ద నుండి 10వేల రూపాయలు లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపల్ డిఇ శశిధర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ కానూరి పవన్ ను బిల్లుల మంజూరుకు సొమ్ములు డి ఈ డిమాండ్ చేసారు.డియికీ విడతల వారీగా సొమ్ములు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది.అయితే మామూళ్ళ కోసం వత్తిడి పెరగడంతో విసుగు చెందిన కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అదికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా డిఈ ని పట్టుకున్నారు.డియి కార్యాలయంలో ఏసీబీ అధికారులు రాత్రి పొద్దుపోయే వరకు విచారణ నిర్వహించారు. డి.ఎస్.పి ఎం కిషోర్ కుమార్, సీఐలు ఎన్ వి భాస్కరరావు, డి వాసు కృష్ణ, వై సతీష్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. ఏసీబీ దాడులతో మున్సిపల్ కార్యాలయం లో ఉద్యోగులు ఒక్కసారి కలవరపడ్డారు.

## గొల్లప్రోలులో ఘనంగా హనుమాన్ జయంతి



**గొల్లప్రోలు, ప్రభాతవార్త** గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక గాంధీ నగర్,మార్కండేయ పురం, శివాలయం కాలనీ,ఈబీసీ కాలనీలలో ఆలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక కొత్తపేట వీధిలో గల ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగిన పూజా కార్యక్రమాలలో జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, నాయకులు బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు,కుర్రు పెత్తనం, బలిరెడ్డి నాని,వినకొండ అమ్మాజీ, మొగలి రాజా,గండే కిరణ్,అరిపి శ్రీను,పేకేటి సుబ్రహ్మణ్యం,అక్కిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్ లోని ఆలయం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు.సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు.అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కూడా పెద్ద ఎత్తున హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## జనగణనకు ప్రజలు సహకరించాలి కమిషనర్ శ్రీనివాసులు



**గొల్లప్రోలు, ప్రభాత వార్త** గొల్లప్రోలు పట్టణ పరిధిలో ఈనెల 31 వరకు జరిగే జనగణనకు ప్రజలు సహకరించాలని కమిషనర్ పి. శ్రీనివాసులు కోరారు.1 నుండి 31 వరకు గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో నివాస గృహాలను 48 బ్లాకులుగా విభజించి లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటికైనా ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఎన్యుములేటర్లు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి నివాస గృహాల సంఖ్యను కౌంట్ చేయడం జరుగుతుందని అన్నారు.పట్టణ పరిధిలో నివాస గృహాల సంఖ్య లెక్కింపు ఈ నెలాఖరుతో పూర్తవుతుందని కమిషనర్ తెలిపారు.అనంతరం ప్రజలకు సంబంధించిన వివరాలు సేకరించడం జరుగుతుందని అన్నారు.మున్సిపల్ సిబ్బంది జన గణన నిమిత్తం వచ్చినప్పుడు ప్రజలు తగిన వివరాలు అందించి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని గాంధీనగర్ ఏరియాలో మంగళవారం జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దుర్గారావు,సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps